కర్నూలు । నంద్యాల
వార్త
19 జనవరి , 2024 శుక్రవారం పేజీలు 4

## శ్రీరామనవమి రోజు శోభాయాత్ర నిర్వహించేలా తెలంగాణ ప్రభుత్వం భద్రత కల్పించాలి

### ఏపీ బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర



**కర్నూలు విద్య, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణలోని గోషామాల్ బిజెపి ఎమ్మెల్యే రాజా సింగ్‌ను చంపుతామని పదే పదే బెదిరింపు కాల్స్ రావడంపై తెలంగాణ ప్రభుత్వం విచారణ చేయాలని, శ్రీరామనవమి రోజు శోభాయాత్ర నిర్వహించేలా తెలంగాణ ప్రభుత్వం భద్రత కల్పించాలని ఏపీ బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్ బిజెపి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌కు రెండు రోజులుగా బెదిరింపు కాల్స్ రావడం ఏమిటని ప్రశ్నించారు. శ్రీరామనవమి రోజు శోభాయాత్ర నిర్వహిస్తే చంపేస్తామని వస్తున్న బెదిరింపు కాల్స్‌పై విచారణ చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సిఎం, డిజిపిలు ఒక ఎమ్మెల్యేను చంపుతామని బెదిరింపు కాల్స్ వస్తుంటే నిర్లక్ష్యంగా ఉండకుండా బెదిరింపు కాల్స్ చేస్తున్నవారిని పట్టుకోవాలని కోరారు. పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంతు మాన్ డిజిపి గౌరవ యాదవులను చంపుతామని బెదిరించడం బాధకరమన్నారు. పంజాబ్ రాష్ట్రంలో గ్యాంగ్ స్టార్లకు వ్యతిరేకంగా ఆప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంతో బెదిరింపు కాల్స్ రావడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ట్రెజరర్ లోకేశ్వరయ్య, గుండా అమర్నాథ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఇళ్ళ లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద
## జిల్లాలో రూ.84.44 లక్షల లబ్ది

**నంద్యాల, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధిః** పేద అక్కాచెల్లెమ్మలకు అండగా నిలుస్తు వారి స్వంత ఇంటి కలను నిజం చేస్తు నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు కింద జిల్లాలో 10,760 మందికి రూ.84.44 లక్షల రూపాయల వడ్డీ రీయింబర్స్‌మెంట్ లబ్ది చేకూర్చామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కింద 12.77 లక్షల మందికి రూ.4.500.19 కోట్లు బ్యాంకు బ్యాంకు రుణం అందించి అందులో ఈదఫా అర్హులైన 4,07,323 మంది లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.46.90 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమచేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టరు, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నవరత్నాలు -పేదలందరికి ఇళ్లు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.84.44 లక్షలను 10,760 మంది లబ్దిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జమచేశారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 37,488 మంది స్వయం సహాయ సంఘాల మహిళలకు 132 కోట్ల 7 లక్షల రూపాయలను అందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఇళ్లు నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్దిదారులు తమతోటి లబ్దిదారులకు అవగాహన కల్పించి సగంలో ఉన్నా, మొదలు కాని ఇళ్ళనిర్మాణాలు చేపట్టే లా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు హౌసింగ్ పిడి తదితరులు లబ్దిదారులకు రూ.84.44 లక్షల మెగా చెక్కును పంపిణి చేశారు.



## శ్రీశైలంలో ముగిసిన.. సంక్రాంతి బ్రహ్మోత్సవాలు..!



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి18, ప్రభాతవార్త:** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని ఈ నెల 12 వ తేది నుండి నిర్వహించిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు గురువారంనాటితో ముగిసాయి. ఈ ఉత్సవాల ముగింపులో భాగంగా ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి.

**ఆశ్వవాహనంపై ఆదిదంపతులు:** ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఆశ్వవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను ఆశ్వవాహనంపై వేంచేబుచేయించి ప్రత్యేక పూజాదికాలు చేయబడ్డాయి. తదువాత ఆలయప్రాంగణంలో ప్రాకరోత్సవం నిర్వహించడం జరిగింది.

**పుష్పోత్సవం-శయనోత్సవం:** ఈబ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపం వద్ద శ్రీస్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం జరిపించబడింది. ఈ పుష్పోత్సవంలో ఆయా రకాల పూలను శ్రీస్వామి అమ్మవార్లకు విశేషంగా అర్పించడం జరిగింది. 9రకాల ఫలాలు కూడా నివేదించబడ్డాయి. తరువాత శ్రీస్వామిఅమ్మవార్లకు ఏకాంత సేవ నిర్వహించి శయనోత్సవం జరిపించబడింది. ఈ శయనోత్సవానికిగాను ఆలయప్రాంగణంలోని స్వామివార్ల శయన మందిరానికి విశేష పుష్పాలంకరణ చేయబడింది.

## ప్రతిభ కనపరచిన కార్యకర్తలకు తిక్కారెడ్డి అభినందనలు



**పెద్దకడబూరు, జనవరి 18, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలముందుంచుతూ ఉత్తమ ప్రతిభ కనపరచిన పెద్దకడబూరు గ్రామానికి చెందిన తలారి అంజి జాలవాడి గ్రామానికి చెందిన వెంకన్న, శ్రీనివాసులు, మునియప్పలను టిడిపి కేంద్ర కార్యాలయం నుండి పంపిన పార్టీ ఫ్లాగ్‌లను అందించి గురువారం అభినందించారు. ఈసందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ పార్టీ గెలుపకోసం కష్టపడే ప్రతి కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తరువాత సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా కార్యకర్తలు కూడా పార్టీ గెలుపుకు సైనికుడిలా పనిచేయాలన్నారు.

## కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి
### - సిపిఓ హిమప్రభాకర్ రాజు



**కర్నూలు, జనవరి 18, ప్రభాతవార్త :** కుల గణన సర్వే కి ప్రజలు సహకరించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని సిపిఓ హిమప్రభాకర్ రాజు మీడియా ప్రతి నిధుల సమావేశంలో తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సిపిఓ ఛాంబర్ లో కుల గణన సర్వే పై మీడియా ప్రతినిధులతో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా సిపిఓ మాట్లాడుతూ కుల గణన సర్వే ఆధారంగా సంక్షేమ పథకాల అమలు, కుల ధ్రువీకరణ పత్రాల జారీ వంటివి ఏమి ఉండవని స్పష్టం చేశారు. వివిధ సామాజిక వర్గాల జనాభాను తెలుసుకొనే లక్ష్యంతో ఈనెల 19 వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని ఆయన తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల ద్వారా కులగణన సర్వే జరుగుతుందన్నారు. కుల గణన సర్వే శుక్రవారం నుండి ప్రారంభించి జనవరి 28వ తేది వరకు ఉంటుందని ఒకవేళ ప్రజలు సర్వే సమయంలో ఎవరైనా అందుబాటులో లేకపోయినా, మరల ఫిబ్రవరి 2 వరకు సర్వే చేయించుకునేందుకు సమయం ఉంటుందని ఆ సమయంలో వారి పరిధిలో ఉండే సచివాలయం కి వెళ్లి సర్వే చేయించుకునే అవకాశం ఉంటుందని, ఫిబ్రవరి 15 వ తేది నాటికి వెరిఫికేషన్ చేసి ఫైనల్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఈ సర్వే నిర్వహించేం దుకు గాను జిల్లాలో 10,395 మంది ఎన్యూమ రేటర్లు, 2,757 మంది సూపర్వైజర్లను నియమించి, శిక్షణ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. ఈ సర్వే మీద ప్రజలు ఎటువంటి అపోహాలు పెట్టుకోకుండా ప్రజలందరూ సహకరించాలని కోరారు...

## తెలుగువారి ఖ్యాతిని దశ దిశలా వ్యాపింప చేసిన మహానాయకుడు ఎన్టీఆర్
### - తెలుగు ప్రజల సత్తా డీల్లి పెద్దలకు తెలియజెప్పిన ఎన్టీఆర్



**కర్నూలు న్యూసిటీ, జనవరి 18, ప్రభాతవార్తః** తెలుగువారి ఖ్యాతిని దశ దిశాల వ్యాపింప చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామవు 28వ వర్ధంతిని పురష్కరించుకొని జిల్లా టిడిపి పార్లమెంటు అధ్యక్షులు బిటి నాయుడు అధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కేంద్ర మాజీమంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ టీజీ భరత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో పార్టీ కార్యాలయ అవరణలో కీ.శే. ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి ఎన్టీఆర్ అమర్ హే తెలుగుదేశం పార్టీ వర్ధల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ యుగ పురుషుడు ఎన్టీఆర్ అంటే ఒక వైబ్రేషన్ అని తెలియజేస్తు దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన తరువాత సుమారు 40 సంవత్సరాల పాటు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారాన్ని అనుభవించిన కాంగ్రెస్ పెద్ద రాష్ట్రాన్ని సమూలంగా దోచేసి ప్రజలను కేవలం ఓటర్లగా మాత్రమే తప్ప వారికి ఏవిధమైన సేవలు అందించలేదని తెలుగువారంంటే ఒకవిధమైన చిన్నచూపుతో ఢిల్లీ పెద్దలు చూసేవారని అలాంటి పరిస్థితుల్లో తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో తనను ఎంతగానో అదరించిన తెలుగు ప్రజల సత్తా ఏమిటో ఢిల్లీ పెద్దలకు తెలియజెప్పి తెలువారి ఖ్యాతిని దశ దిశలా ఖండాంతరాలలో వ్యాపింపచేసిన మహానాయకుడు ఎన్టీరామారావు అని పేర్కొన్నారు. సమాజంలో ప్రజలను దేవుళ్లుగా భావించి 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 మాసాల్లో రాష్ట్రం కలియతిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారమే పరమావధిగా తన ప్రభుత్వం ఉండాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ ఆర్థిక ఎదుగుదల కోసం 20 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎంతో మంది బిసిల రాజకీయ ఆర్థిక ఎదుగుదలకు కారకులయ్యారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమిశెట్టి నవిన్, గోపినాథ్, దాశెట్టి శ్రీనివాసులు, ఎం బాల వెంకటేశ్వర్‌రెడ్డి, పి రవికుమార్, ఎల్లప్ప, పరమేష్; నంది మధు, రావూరి రవి, అర్య శంకర్, కెఇ జగదీష్, ఎస్ అబ్బాస్, ముంతాజ్, నరసింహులు, సత్రం రామకష్ణుడు, హనుమంతరావు చౌదరి, రామాంజనేయులు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 22న ఓటర్ల తుదిజాబితా ప్రచురించడం జరుగుతుంది
### - సబ్ కలెక్టర్/ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ

**ఆదోని రూరల్, జనవరి 18, ప్రభాతవార్త** ఓటర్ల తుదిజాబితా ఈ నెల 22న ప్రచురించడం జరుగుతుందని సబ్ కలెక్టర్/ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ అన్నారు. గురువారం స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లైయిమ్స్ మరియు డిస్పోజల్స్ పూర్తి చేసి ఓటర్ల తుది జాబితా 2024వ ఎన్నికల కమీషన్ వారి ఆదేశాల మేరకు ఈ నెల 22న ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండ తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకు గాను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ/తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిటి రజనీకాంత్‌రెడ్డి, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో అభివృద్ధి పనులను..
## ప్రారంభించిన ఎమ్మెల్యే



**బనగానపల్లె, జనవరి18, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని క్రిష్ణగిరి మరియు ఆ గ్రామ మజరా గ్రామమైన చెర్లోకొత్తూరు గ్రామంలో రూ.42లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం ప్రారంభించారు. క్రిష్ణగిరి మరియు చెర్లోకొత్తూరు గ్రామాల్లో రూ.42లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, మంచినీటి పైప్‌లైన్, వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తాము ప్రారంభించిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రూ.40లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం, దాని పైప్‌లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అవి త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. ప్రజలకు 24గంటలు మంచినీటిని అందించడం జరుగుతుందన్నారు. క్రిష్టగిరి, చెర్లోకొత్తూరు గ్రామాల రాకపోకలకు ఇబ్బందిలేకుండా తారు రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే క్రిష్ణగిరి గ్రామం నుండి కాశిరెడ్డినాయన ఆశ్రమం వరకు రూ.22.50కోట్లతో రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు జరిగిందని తెలిపారు. ఈ మార్గంలో అవసరమైన చోట్ల వంతెనల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో చేయగలిగినట్లు తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నట్లు తెలిపారు. ఇంకా గ్రామాల్లో మిగిలిపోయిన పనులు త్వరలో ఎన్నికల అనంతరం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. క్రిష్ణగిరి మరియు చెర్లోకొత్తూరు గ్రామాల్లో తమకు బంధుసమానులైనవారు స్నేహితులు ఉన్నారని తమ చిన్నాన్న కీ.శే.లు కాటసాని శివారెడ్డికి ఈ గ్రామాల్లో ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఈ రెండు గ్రామాల్లో కూడా తమ సొంత గ్రామాల మాదిరిగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తమను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మానసవీణ, ఎంపిడివో శివరామయ్య, పంచాయతీరాజ్ ఏఈ మహేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, యాగంటి ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, క్రిష్ణగిరి సర్పంచ్ ఒంటెద్దు సుజాత, వైసీపీ నాయకులు చెన్నపురెడ్డి, వర్లపాటి నాగేషుడు, వర్లపాటి గోపాల్, భూపాల్, శీలయాగంటిరెడ్డి, వంగల తిరుపాల్‌రెడ్డి, మధుసూదన్‌రావు అయ్య, భూపాల్‌రెడ్డి, ఈశ్వర్‌నాయక్, నాగేశ్వరరావు, రామసుబ్బయ్య, నీలి ప్రసాద్, నీలి జయన్న, రమణ గౌడ్, భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్
### - ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం : మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, జనవరి 18, ప్రభాతవార్తః** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ అన్నారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఆళ్లగడ్డలోని తమ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం భూమా అఖీల ప్రియ రక్తదానం చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహో న్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షన్‌ను రూపుమాపడానికి తెలుగుగంగను తెచ్చి రైతుల అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. ఆయన మర ణాంతరం కూడ నారా చంద్రబాబు నాయుడు టిడిపిని క్రమశిక్షణ పార్టీగా కొనసాగిస్తున్నారన్నారు. యువతను రాజకీయంగా బలపరిచి చంద్రబాబు నాయుడు, లోకేష్‌ల అధ్వర్యంలో ముందుకు సాగుతామన్నారు. అలాగే రక్తదానం ప్రాణదానంతో సమానమని యువత ప్రతిమూడు నెలలకు ఒకమారు రక్తదానం చేయాలని ఆమె తెలిపారు. ఈకార్య క్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లపై..
## అధికారులతో ప్రాధమిక సమావేశం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి18, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో మార్చి నెల 01 వ తేది నుండి 11 వ తేది వరకు 11 రోజులపాటు జరుగనున్న మహశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారంనాడు పరిపాలన భవన సమావేశ మందిరంలో ప్రాధమిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈఓ పెద్దిరాజు, సభ్యులు మధుసుదన్‌రెడ్డి, ఈఈలు రామకృష్ణ, మురళీదర్‌రెడ్డి, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, పర్యవేక్షకులు, మరియు ప్రధానార్చకులు, స్థానాచార్యులు, వేదపండింతులు, పోలిస్ అధికారులు, వైద్యులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహశివరాత్రి బ్రహ్మోత్సవాలు జిల్లా యంత్రాంగం సహకారంతో సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. దేవస్థానం అన్ని విబాగాల వారిగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబందించిన అంశాలను చర్చించారు. అదే విదంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరిపించాలన్నారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ద కనబరచాలని ఏఈఓను ఆదేశించారు. ఈ నేపధ్యాంలోనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విబాగాల వారిని ఆదేశించారు.



## టిడిపి యాప్‌ను ప్రతిఒక్కరు వాడుతూ పార్టీ కొరకు
## మరింత కృషిచేయాలి
### - టీజీ భరత్



**కర్నూలు న్యూసిటీ, జనవరి 18, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ యొక్క మన టిడిపి యాప్‌ను చురుగ్గా వాడుతూ సామాజిక మాధ్యమాల్లో పని చేస్తున్న కర్నూలు నియోజకవర్గ సభ్యులకు టిడిపి సెంట్రల్ ఆఫీసు నుండి పంపిన బహుమతులను ఐటిడిపి అధ్వర్యంలో కర్నూలు అసెంబ్లీ ఇంచార్జి టీజీ భరత్ చేతుల మీదుగా వారికి పంపిణి చేశారు. మనటిడిపి యాప్‌ను ప్రతిఒక్కరు వాడుతూ పార్టీ కొరకు సామాజిక మాధ్యమాల్లో మరింత కృషిచేయాలని కష్టపడి పనిచేసేవారిని రాష్ట్ర పార్టీ సభ్యులు గుర్తించి వారికి తగిన అభినందనలు ఎల్లప్పుడు అందుతాయని టీజీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఐటిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు గట్టు తిలక్, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు మంద అఖీల్, నగేష్‌లు పాల్గొన్నారు.

## నేటి యువతకు అంబేద్కర్ స్ఫూర్తి - కలెక్టర్

**కర్నూలు, జనవరి 18, ప్రభాతవార్త :** నేటి సమాజంలోని యువత డా. బి.ఆర్.అంబేద్కర్ ను స్ఫూర్తి గా తీసుకుని ముందుకు నడవాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. గురువారం సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ వరకు నిర్వహించిన మారథాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన జెండ ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేటి యువత డా.బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తి గా తీసుకుని ముందుకు నడవాలి అని అన్నారు. డా. బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం వారి స్మృతిని పంచుకోని వారు చూపిన దారిలో నడవడానికి పునరంకితం కావాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ నెల జనవరి 19 న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో దాదాపు రూ. 400 కోట్లతో సుమారు 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జరుపుతున్నారన్నారు. సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జిల్లాలో వారం రోజులపాటు పండుగ వాతావరణం లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు.



మరాథన్ పరుగులో విజేతలకు ఎల్రక్టికల్ మాంట్రో ఆటో డీలర్ టీ .చంద్రశేఖర్ సౌజన్యంతో నగదు బహుమతులను జిల్లా అధికారులు విజేతలకు అందజేశారు. బాలుర విభాగంలో ఎం.దినకర్, కె.వెంకట భరత్, శంకర్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. బాలికల విభాగంలో రేణుక, శ్రీలక్ష్మి, వెంకటేశ్వరి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రథమ బహుమతిగా రూ.1500, ద్వితీయ బహుమతిగా రూ.1000, తృతీయ బహుమతిగా రూ.500 అందుకున్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె మధుసూదన్ రావు, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మీదేవి, హౌసింగ్ పీడీ, డిఆర్డిఎ పిడి, డిఇఓ, డ్వామా పిడి, డిఎస్డిఓ, సెట్కూర్ సీఈవో, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ జోసఫ్, క్రీడా సంఘాల ప్రతినిధులు రామాంజనేయులు, శ్రీనివాసులు, సురేంద్ర, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ ఉద్యోగులకు పోలాన్ని కేటాయించండి సారూ..

**ప్యాపిలి జనవరి 18(ప్రభాతవార్త):** ఆర్మీ ఉద్యోగులకు పోలాన్ని కేటాయించండి సారూ అంటూ అధికారులను వేడుకుంటున్నారు. వెంగళాంపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి ఆర్మీలో పని చేస్తున్నారు. ఆర్మీ ఉద్యోగి షా కొండగుట్టను చదును చేస్తుంటే అడ్డుకుంటున్నారని గురువారం డిప్యూటీ తాహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్మీలో పని చేసే వారికి ప్రభుత్వం స్థలాన్ని, పోలాన్ని కేటాయిస్తారని తెలిపారు. వెంగళాంపల్లెలో భూమిని చదును చేస్తుంటే ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంటున్నారని వాపోయారు. తమకు ఇవ్వాల్సిన భూమిపై రాజకీయం చేయడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామ సర్పంచ్‌గా తమ తండ్రి ఉండటం వల్ల కొంతమంది రాజకీయం చేస్తూ అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. గ్రామంలో 371 సర్వే నెంబరులో గతంలోని అనేక మందికి డి పట్టాలు ఇచ్చారని, ఆర్మీ ఉద్యోగులు తీసుకోవడం తప్పా అని ప్రశ్నించారు. పక్కన ఉన్న రైతులకు ఇబ్బందులు లేకుండ రస్తాను విడిచి పెట్టి సాగు చేస్తుంటే అడ్డుపడుతున్నారని, రైతులు కూడ తమకు ఇబ్బందులు లేవనిన సంతకాలు చేశారని వివరించారు. తమకు కేటాయించిన పోలాన్ని చదును చేయకుండ అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకోని తమ పోలాన్ని తమకు ఇప్పించండి సారూ అంటూ ఆర్మీ ఉద్యోగులు వేడుకుంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో విచారించి భూమిని కేటాయించాలని ఆర్మీ ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ ఉద్యోగులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నందివర్గం ఎస్ఐగా తిరుపాలు




**నంద్యాల క్రైం, జనవరి 18, ప్రభాతవార్త:** సాధారణ బదిలీల్లో భాగంగా దొర్నిపాడు పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐగా పనిచేస్తు నందివర్గం పోలీస్‌స్టేషన్‌కు గురువారం తిరుపాలు పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో నంద్యాల త్రీటౌన్ ఎస్ఐగా పనిచేశారు. అనంతరం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని బొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తిరుపాలు మాట్లాడుతూ ప్రజల మానధన ప్రాణాలకు అటంకం కలిగిస్తే గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తన ఇలాకలో నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇక్కడ ఆర్ఎంపిలే ఎంబిబిఎస్ డాక్టర్లు

**మద్దికెర, జనవరి 18, ప్రభాతవార్త :** రోగం చిన్నదే కానీ వైద్యం పెద్దది. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపిలే శస్త్రచికిత్స చేస్తూ జేబులు నింపుకుంటున్న వైనం మద్దికెర మండలంలో కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఒక గ్రామంలో ఏకంగా 20మందికిపైగా ఆర్ఎంపిలు ఉన్నారంటే అది అతిశయోక్తి అని అనవచ్చునేమో. 30సం॥ల నుండి ఆర్ఎంపి వృత్తిలో ఉండి వైద్యం చేస్తుంది కొందరు. 3సం॥ల నుండి ఆర్ఎంపిలుగా మారి శస్త్రచికిత్స చేస్తూ జేబులు నింపుకుంటున్న ఆర్ఎంపిలు ఎందరో ఉన్నారు. త్వరగా వైద్యం నయం చేస్తామంటూ ఇష్టం వచ్చినట్లుగా యాంటిబయాటిక్స్ మందులు రాస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుకుంటున్నారు. గురువారం కిందపడిన ఓ బాలుడికి ఏకంగా ఆరుకుట్లు వేసి వైద్యం చేసిన ఘనత ఈ ఆర్ఎంపిలదే. మండలంలో మెడికల్ వైద్యం ముసుగులో ప్రజలను మోసగిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నప్పటికీ జిల్లా ఉన్నతస్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో అనేకమంది అనారోగ్యం పాలైనటువంటి రోగులు స్థానిక అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి వెళ్లి చికిత్సలు నిర్వహించుకోవడం జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు మండల కేంద్రంపై ఓ కన్నేసి ఉంచాలని పలువురు కోరుతున్నారు.

## వైఎస్సార్ భీమా తక్షణ సహాయం అందజేత



**మద్దికెర, జనవరి 18, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మాలగేరి నందు కలచట్ల పులికొండ రంగస్వామి అనారోగ్యంతో మరణించడం జరిగింది. గురువారం వైఎస్సార్ భీమా తక్షణ సహాయం కింద మృతుడి భార్య పులికొండ జయమ్మకి సరంచ్ బండారు సుహాసిని, ఈఓపిఆర్‌డి మద్దిలేటిస్వామిల చేతుల మీదుగా రూ.10వేలు అందచేయడం జరిగింది. పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు, సచివాలయ సెక్రటరీ కర్ణకుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ శశికళ, సచివాలయ మండల కన్వీనర్ కవి, మాజీ సర్పంచ్ సుధాకర్, నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలివెళ్లిన నాయకులు



**ఆస్పరి, జనవరి 18, ప్రభాతవార్త :** నేడు విజయవాడలో జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125అడుగుల విగ్రహ ఆవిష్కరణకు మండలం నుండి గురువారం రాత్రి నాయకులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి దొరబాబు, వైసిపి నాయకులు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది, వైసిపి యూత్ నాయకులు మసాల ప్రకాష్, బిణిగేరి సర్పంచ్ వెంకటేష్‌లు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ బూచినేని విరుపాక్షి సూచనల మేరకు మండలంలోని అంబేద్కర్ వారసులు సమావేశానికి తరలివెళ్లినట్లు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందన్నారు. సిఎం జగన్ విజయవాడ నడిబొడ్డున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. రాబోవు ఎన్నికల్లో ఆలూరు ఎమ్మెల్యేగా విరుపాక్షిని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నహోతూరు సర్పంచ్ హరికృష్ణ, నాయకులు సుదర్శన్, ఎల్లప్ప, లక్ష్మన్న, ఆంజనేయులు, నాగేంద్ర తదితరులున్నారు.

## ఎన్టీఆర్ ఆశయాల కోసం పనిచేద్దాం



**బేతంచెర్ల, జనవరి18, ప్రభాతవార్త:** స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని భావించి మొదలుపెట్టిన టీడీపీ స్ఫూర్తితో ఆయన ఆశయాల కోసం పనిచేద్దామని టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డిలు పిలుపునిచ్చారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారి సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పిన మహానీయుడని వారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఏ నినాదంతో అయితే ప్రజల్లోకి వచ్చారో వాటిని సాధించేందుకు ప్రతిఒక్కరం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే అంగన్‌వాడీ వర్కర్ల నిరసన శిబిరానికి చేరుకుని మద్దతు తెలియజేస్తూ ఆడపడుచులను పండుగ పూట సైతం రోడ్ల పై కూర్చోనేలా చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆడపడుచుల పట్ల చూపిన శ్రద్ధనే రాబోయే కాలంలో తమ ప్రభుత్వం చూపుతుందని వారు భరోసా ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నియోజకవర్గ సలహాదారు తిరుమలేష్ చౌదరి, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం శేఖర్, పట్టణ అధ్య క్షులు ఉన్నం సుధాకర్, కౌన్సిలర్లు రామాంజనేయులు, రామగోపాల్, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాయక్, క్రిస్టియన్‌సెల్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, అధికారప్రతినిధి రూబెన్, సీనియర్‌నాయకులు పోలూరు రాఘవరెడ్డి, నారాయణస్వామి, రామ్మూర్తి, నంద్యాల మధు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకురాలి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**చాగలమర్రి, జనవరి18, ప్రభాతవార్త:** మండలంలోని డీవనిపెంట గ్రామ పంచాయతీ మజరా గ్రామమైన డీకొత్తపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకురాలు పి.లక్ష్మినరసమ్మ(65) కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. ఆమె మరణవార్త తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గురువారం కొత్తపల్లె గ్రామానికి చేరుకోని లక్ష్మినరసమ్మ భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు స్థానిక వైసీపీ నాయకుడు చంటిని పరామర్శించి ఓదార్చారు. లక్ష్మినరసమ్మ కుటుంబం పార్టీకి ఎంతో సేవలు అందించారని వారి కుటుంబానికి సానుభూతిని తెలియపరుస్తూ వారిని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. పరామర్శించినవారిలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు జి.కుమార్‌రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు, గొడిగనూరు ఎంపిటిసి పత్తి నారాయణ, సర్పంచ్ బాలీశ్వరరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రవి, మండల పార్టీ ఉపాధ్యక్షులు చుండూరు వెంకటరమణ, గణేష్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ

**పత్తికొండ, జనవరి18, ప్రభాతవార్త:** అయోధ్య నుండి రామజన్మభూమి ట్రస్ట్ వారు అందజేసిన శ్రీరాముడి అక్షింతలను బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంజిత్ కర్ణ, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు వీరరాజులు ప్రజలకు పంపిణీ చేశారు. గురువారం వారు పత్తికొండ పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ హిందుభక్తులకు, ప్రముఖులకు, రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. ఈనెల 22వ తేదిన అయోధ్యలో రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగుతుందని ఆ సమయంలో మీ ఇంటిని శుభ్రం చేసుకుని ఇంట్లోని దేవుని పటాలకు నైవేద్యం సమర్పించి అక్షింతలను దేవుడికి సమర్పించాలన్నారు. అలాగే మీ సమీపంలోని దేవాలయంలో కూడా దేవుడికి పూజలు నిర్వహించి అక్షింతలు సమర్పించవచ్చని వారు తెలిపారు. అలాగే బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అయోధ్య నుండి టీవీల్లో ప్రత్యక్ష ప్రసారమవుతుందని దీనిన్ని వీక్షించి భక్తులు తరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దండు మల్లికార్జున, కూన మల్లికార్జున, బ్రహ్మయ్య, రామాంజనేయులు, భాస్కర్, కర్ణం చంద్ర, గోరంట్ల, నాగ, కార్తీక్, నరేష్, నాగరాజు, వినోద్, గంగన్న, మారుతి, సూరి, రమేష్, సురేష్, విజయ్, హిందు సోదరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లకు కొత్త హంగులు

**– రామ్‌కో ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు**

**కొలిమిగుండ్ల, జనవరి18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రానికి కొత్తహంగులు దిద్దుకుంటున్నాయి. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిల ఆధ్వర్యంలో లక్షలాది రూపాయల నిధులు వెచ్చించి ప్రధాన రహదారి విస్తరణ చేపట్టడంతో కొలిమిగుండ్ల ట్రాఫిక్ కష్టాలు తొలగిపోయాయి. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో కొలిమిగుండ్ల మరింత అభివృద్ధి చెందుతుందని పలువురు పేర్కొంటున్నారు. మరోవైపు రామ్‌కో సిమెంట్ వారి సహకారంతో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో కొలిమిగుండ్లకు కొత్త సొగసులు వచ్చినట్లయింది. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సైతం రామ్‌కో సిమెంట్ వారి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు ఫ్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో బురదమయంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కష్టాలు తొలగిపోయినట్లయింది. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో కొలిమిగుండ్ల మండల కేంద్రానికి పట్టణ శోభ సంతరించుకుంది. ప్రధాన రహదారిలో తేరు వద్ద నుండి ఎస్సీ కాలనీ బ్రిడ్జి వరకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నుంచి హైస్కూల్ వరకు మిగిలి ఉన్న సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపించారు. దీంతో త్వరలోనే నూతన సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

## బిసిలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలి

**ఆత్మకూరు జనవరి18, ప్రభాతవార్త:** చట్ట సభలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించుటకు బిసి బిల్లు ప్రవేశ పెట్టాలని జాతీయ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నుకాలమ్మ, జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావుయాదవ్, జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం బిసిల రాజ్యాధికారం కోసం చేపట్టిన మరో స్వతంత్ర పోరాట రథయాత్ర పట్టణానికి చేరుకోవడం జరిగింది. వీరికి బిసి సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచిన బిసి నేతల తలరాతాలు మారలేదన్నారు. సమ సమాజ స్థాపన కోసం సామాజిక న్యాయం కోసం దామాషా ప్రాతినిధ్యం కోసం ఉద్యమించకతప్పదన్నారు. నేటి నుంచి జనగణలో కులగణన జరిగే వరకు, బిసిలకు రాజ్యాధికారం వచ్చే వరకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘురాముడు యాదవ్, ప్రధాన కార్యదర్శి మార్కెట్‌యార్డు చైర్మన్ బాలస్వామి యాదవ్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు శ్రీహరి, ఉపాధ్యాక్షులు వీరన్న, గొగుల తిమ్మయ్య, మెదరి సంఘం అధ్యక్షుడు తిమ్మయ్య, నాయి బ్రహ్మణ అధ్యక్షుడు శివ, బిసి నాయకులు డీలర్ రమణ, శ్రీనివాసులు, హరిగౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ

**మాధవరం(మంత్రాలయం), జనవరి 18, ప్రభాతవార్త:** కోసిగి మండలం నేలకోసిగి గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు నియోజకవర్గ టిడిపి నాయకులు, మాజీ కెడిసిసి చైర్మెన్ రామిరెడ్డి తనయులు రాఘవేంద్రరెడ్డి గురువారం క్రికెట్ కిట్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్భంగాక్రీడాకారులకు ఈ క్రికెట్ కిట్‌ను పంపిణీ చేసినట్లు రాఘవేంద్రరెడ్డి తెలిపారు. కావున క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంస్కారంతో కూడిన విద్యాబోధనే తమ పాఠశాల లక్ష్యం

**-పాఠశాల అధ్యక్షులు వేణుగోపాల్**

**ఆళ్లగడ్డ, జనవరి 18, ప్రభాతవార్త:** శ్రీభారతీవిద్యామందిరం ఉన్నత పాఠశాలలో రానున్న విద్యాసంవత్సరం నుండి నూతన ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుందని సంస్కారంతో కూడిన విద్యాబోధనే తమ పాఠశాల లక్ష్యమని ఆళ్లగడ్డ శ్రీభారతీవిద్యామందిరం పాఠశాల అధ్యక్షులు టిఎంసి వేణుగోపాల్ తెలిపారు. గురువారం స్థానిక విద్యామందిర్ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ శ్రీసరస్వతీవిద్యాపీఠం శాఖలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని తమ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎందరో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి వివిధ రంగాల్లో పదవులను అలంకరించారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తమ పాఠశాలలో కూడ ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన 2003 నుండే ప్రారంభం కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమ పాఠశాలలో విద్యార్థులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలతో కూడిన విద్యాబోధన అందించేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. అలాగే ఈనెల 26న పాఠశాల వార్షికోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రమ్మలు మాట్లాడారు.

## బడుగు బలహీనవర్గాల అశాజ్యోతి ఎన్టీఆర్

**బండిఆత్మకూరు, జనవరి 18, ప్రభాతవార్త:** బడుగు బలహీనవర్గాల అశాజ్యోతి దివంగత నేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు అని అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు గురువారం మండలంలో ఘనంగా జరిగాయి. ముందుగా మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర్‌రెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, మనోహర్‌చౌదరి, సర్పంచుల సంఘం జాయింట్ సెక్రటరీ యలగల రామచంద్రుడులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం 2 రూపాలయకు తీసకువచ్చారన్నారు. రాష్ట్రంలో పక్కా ఇళ్లు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. పేదవానికి రేషన్ చేరుతుందంటే అది ఎన్టీఆర్ పుణ్యమే అని, ఫింఛన్, ఉచిత కరెంటుకు కేరాఫ్‌గా ఎన్టీఆర్ నిలిచారన్నారు. అస్తిలో స్త్రీ, పురుషులకు సమాన హక్కు తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈరాష్ట్రానికి ఎన్టీఆర్‌చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వెలుగోడు రిజర్వాయర్ నిర్మించి రైతుల పాలిట రైతుబాంధవుడిగా నిలిచారన్నారు. ఒకప్పుడు ఈప్రాంతం మెట్టప్రాంతానికే పరిమితం అయ్యేదని ఇప్పుడు ఏటుచూసిన ప్రతి ఎకరా వరిపంట సాగుచేస్తున్నారని సాగునీరు సస్యశ్యామలంగా సాగునీరు చేరుతుందంటే ఎన్టీఆర్ ఘనత అన్నారు. సంక్షేమ పథకాల అరాధ్యుడని నందమూరి తారక రామారావు అని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం మరింత ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వెంగళరెడ్డిపేట శ్రీనివాసులు, నందయ్య, సిటికేబుల్ నాగేశ్వర్‌రెడ్డి, జాకీర్‌ఖాన్, అన్వర్‌ఖాన్, పాలసుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రావు శెట్టి, ఏ కోడూరు సుబ్బారెడ్డి, మురళీధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, కలాం, జమాల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీయార్ ఆశయాలను నేరవేర్చాలి



**వెల్దుర్తి జనవరి18(ప్రభాతవార్త):** దివంగత ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామరావు ఆశయాలను నేరవేర్చాలని టిడిపి నాయకులు అన్నారు. వెల్దుర్తిలోని టిడిపి కార్యాలయంలో గురువారం స్వర్గీయ ఎన్టీయార్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపిని స్థాపించిన పది నెలలల్లోనే ప్రజాభిమానాలతో విజయం సాధించి ఎన్టీయార్ చరిత్ర సృష్టించారని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఎన్టీయార్ పేదల కోసం రెండు రూపాయలకు కిలో బియ్యం, రైతులకు తక్కువ ధరకు కరెంటు, మండల వ్యవస్థ ఏర్పాటు వంటి నిర్ణయాలతో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేశారని కోనియాడారు. ఎన్టీయార్ అమలు చేసిన సంక్షేమ పథకాలను నేడు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలలో హృదయాలలో ఎన్టీయార్ రామునిగా, కృష్ణునిగా చిరస్థాయిగా నిలిచారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోమ్మన శివశంకర్‌రెడ్డి, టి.బలరాంగౌడు, బోమ్మన రమాకాంత్‌రెడ్డి, రామచంద్రుడు, ఎర్రబజార్, వీరభద్రుడు, బాలరాజు, తిరుమలేష్‌గౌడు, తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడు, చెర్లకోత్తూరు పుల్లయ్య, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, రాఘవేంద్రగౌడు, రాంబాబు, క్రిష్ణాపురం హనుమన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆరాధ్యదైవంగా ఎన్టీయార్ నిలిచారు



**ప్యాపిలి జనవరి18(ప్రభాతవార్త ):** దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు తెలుగు ప్రజలకు ఆరాధ్యదైవంగా నిలిచారని టిడిపి మండల నాయకులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీయార్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించి బిసిలకు ఎన్టీయార్ రాజకీయ బిక్షను పెట్టారని గుర్తు చేశారు. మండల వ్యవస్థలను ఏర్పాటు చేసి పాలనను గ్రామీణ ప్రాంతాలకు ఎన్టీయార్ చేర్చారని పేర్కొన్నారు. సినిమా, రాజకీయ రంగంలో తిరుగులేని నేతగా ఎదిగిన ఎన్టీయార్ ఆశయాలను యువత నేరవేర్చాలని కోరారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రామ సుబ్బయ్య, బిసి సెల్ జిల్లా అధికార ప్రతినిధి గోల్ల రామ్మోహన్, పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్న సుంకయ్య, ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎమ్పీపి ఆర్ఇ.రాఘవేంద్ర, నాగేంద్ర, కలుచట్ల ప్రసాద్, రాంపురం నాగేశ్వరరావు, దానం మధు, ఎస్.కె.వలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**కొత్తపల్లి, జనవరి18, ప్రభాతవార్త :** కొత్తపల్లి చెంచుగూడెంలో తెదేపా మండల నాయకులు శివారెడ్డి ఆధ్వర్యంలో తెదేపా వ్యవస్థాపకుడు మాజి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి గా తెలుగు ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన గోప్పనాయకుడు అన్నారు. ఎన్టీఆర్ ఆదర్శల కోసం మనం అందరం ఆయన అడుగుజాడల్లో నడచి సమాజసేవకు కృషి చేయాలన్నారు. అనంతరం చెంచులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీలు కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు నాగేశులు, నాగేశ్వరరావు, మధుసుధన్ రెడ్డి, మాజి ఎంపీపీ వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**హొళగుంద, జనవరి 18, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎంపిపి తనయుడు ఈసా అన్నారు. గురువారం మండల కేంద్రమైన హొళగుందలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులతో గ్రామంలో నూతనంగా సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. పేదప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప, బోర్డు అడ్వైజర్ చైర్మన్ మల్లికార్జున, వైసిపి నాయకులు మల్లయ్య, వైసిపి సీనియర్ నాయకులు హనుమప్ప, అబ్దుల్ హనీఫ్, సులువాయి ఎంపిటిసి మల్లికార్జున, షేక్షావలి తదితరులున్నారు.

## ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు చేపట్టండి

**ఆదోని రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :** బైండోవర్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్‌లోని పోలీస్ అధికారులతో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు బైండోవర్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నేరస్తులు, రౌడీలు, కేడీలు, డీసీలు, సస్పెక్ట్ మంచి ప్రవర్తనతో మెలగాలని వారితో పాటు వివిధ కేసులలో బైండోవర్ అయిన ఎవరైనా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ హెచ్చరించారు. డివిజన్‌లో 32కేసులలో, 295మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలికంగా బైండోవర్ కేసులలో మరణించిన వారు మరియు ఎక్కువ వయసు ఉన్న వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధితో భాధపడుతున్న వారిపై సమగ్ర విచారణ చేపట్టి కేసులను క్లోజ్ చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శివనారాయణస్వామి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై రెండవ రోజు శిక్షణ

**పగిడ్యాల, జనవరి 18, ప్రభాతవార్త :** స్థానిక మండల అభివృద్ధికార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై రెండవ రోజు శిక్షణా కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి బివి.రమణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామసచివాలయ సిబ్బందిపంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్, శిక్షకులుగా పరిపాలన అధికారి నాగరాజు, కుమారి వరలక్ష్మి , మల్లికార్జున పంచాయతీ కార్యదర్శులు కోట్ల వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

## అందరు కలిసికట్టుగా పనిచేసి ఎస్‌టి రిజర్వేషన్ సాధించుకుందాం

**ఆలూరు, జనవరి 18, ప్రభాతవార్త :** రాబోయే రోజుల్లో అందరు కలిసికట్టుగా పనిచేసి ఎస్‌టి రిజర్వేషన్ సాధించుకుందామని వాల్మీకి జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్, క్రాంతినాయుడులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆలూరు పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏపి వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి బోయల ఆత్మగౌరవ రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని వాల్మీకి మహర్షి విగ్రహానికి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపోయిన బోయ వాల్మీకి జాతి కోసం 10రోజుల పాటు వాల్మీకి బోయ ఆత్మగౌరవ రిలే నిరాహార దీక్షకు తమవంతుగా మద్దతు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని తెదెపా సీనియర్ నాయకులు, యువత మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, వరుణ్, అరికెర తిక్కస్వామి, సూరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంపుసెట్లకు మీటర్లు బిగించే నిర్ణయాన్ని విరమించుకోవాలి

**దేవనకొండ, జనవరి 18, ప్రభాతవార్త :** వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు, ఏపి రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై కండప్ప, మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో దేవనకొండ క్రాస్ రోడ్డు నందు గల విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు దాదాపు గంటన్నరపాటు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 విద్యుత్ సవరణ బిల్లును కేంద్రప్రభుత్వం చట్టరూపం చేసిందని ఈ చట్టాన్ని ఎవరు కూడా రైతులు ప్రతిపాదించలేదన్నారు. కేంద్రప్రభుత్వం రైతుల మెడపై విద్యుత్ భారాన్ని మోపాలనే ఉద్దేశ్యంతో ఈ విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చిందన్నారు. మన రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతున్నప్పటికీ కేంద్రప్రభుత్వానికి తలొగ్గి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. దశలవారిగా ఉచిత విద్యుత్‌ను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. రైతుల అంగీకారం లేనిదే పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదన్నారు. అనంతరం విద్యుత్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతుసంఘం మండల నాయకులు ప్రసాద్, తిక్కయ్య, బాలు, రామలింగప్ప, మహబూబ్‌భాషా, హరిచంద్ర, రామాంజనేయులు, వీరస్వామి, రవి, మాబు, వెంకటేష్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## ఓటువేసి గెలిపించినందుకు మాకు గడ్డి పెట్టావు..!

**ఆస్పరి, జనవరి 18, ప్రభాతవార్త :** 2019ఎన్నికల ముందు పాదయాత్రలో తమకు ఓటు వేయాలని అధికారం చేపడితే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని నమ్మించి ఓటు వేసి గెలిపించినందుకు మాకు బాగా గడ్డి పెట్టావని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జ్యోతి, శ్రీదేవి, ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి హనుమంతులు ప్రశ్నించారు. గురువారం ఆస్పరిలో అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా 38వ రోజు వరిగడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండ ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్నాము తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న అంగన్‌వాడీలపైన చిన్నచూపు చూడడం మంచిది కాదన్నారు. నిత్యం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకునిపోయేది అంగన్‌వాడీలేనని ప్రభుత్వం వీరితో వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయడం లేదని తెలంగాణ మాదిరిగా వేతనాలు పెంచాలని ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని కోరారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని నాయకులను చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, మల్లికార్జున, ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు విశ్వకుమారి, పద్మ, రసూల్ బేగం, లత, రాణి, నాగమణి, చిట్టెమ్మ, చాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్

**:- తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి**



**ఆలూరు, జనవరి 18, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి అన్నారు. గురువారం పట్టణంలోని వైకుంఠం మల్లికార్జునచౌదరి నివాసంలో నందమూరి తారక రామారావు 28వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైకుంఠం మల్లికార్జునచౌదరి మాట్లాడుతూ 1982లో తెదేపా పార్టీని స్థాపించి అనతికాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేంద్రప్ప, మాఘం ఉమాపతి చౌదరి, మాఘం బలరామప్పచౌదరి, ఎంపిటిసి చిన్నయాదవ్, లక్ష్మన్న, అరికెర మల్లేష్, జాహీర్, అమర్, దాసరి కృష్ణ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

**యుగపురుషుడు ఎన్‌టిఆర్ :** ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు యుగపురుషుడు అని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి దంపతులు అన్నారు. గురువారం ఆలూరు పట్టణంలోని శివప్రసాద్ నివాసంలో ఎన్‌టిఆర్ 28వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ బిక్ష పెట్టిన నాయకుడు ఎన్‌టిఆర్ :** ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ బి వీరభద్రగౌడ్ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ బిక్ష పెట్టిన నాయకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ బి వీరభద్రగౌడ్ అన్నారు. గురువారం ఆలూరులోని వీరభద్రగౌడ్ నివాసంలో ఎన్‌టిఆర్ 28వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ 1982లో తెదేపా పార్టీని స్థాపించి అనతి కాలంలో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కిందన్నారు. ఆయన మరణించి 28సం॥లు అవుతున్నా ఆయన సేవలు తెలుగుదేశం పార్టీ నేటికీ కొనసాగిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు అరికెర అంజినేయ, కేశన్న, లక్ష్మన్న, వన్నూరు వలి, ఎల్లార్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు బావులకు మీటర్లు బిగించే జీఓ 21ని రద్దు చేయాలి

**హొళగుంద, జనవరి 18, ప్రభాతవార్త :** రైతుల పొలాల్లో బోరు బావులకు స్మార్ట్ మీటర్లు బిగించే జీఓనంబరు 21ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప, రైతుసంఘం నాయకుడు కృష్ణలు డిమాండ్ చేశారు. గురువారం ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ ఓబులమ్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు రైతుల బోరు బావుల దగ్గర స్మార్ట్ మీటర్లు బిగించడం సరైంది కాదన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులకు శాపంగా మారుతున్న చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. తక్షణమే జీఓ నంబర్ 21ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగ, సిపిఐ నాయకులు, రైతుసంఘం నాయకులు ఇనాహిత్, వీరేష్, వెంకటేష్, కాలింగ, జంబన్న తదితరులు పాల్గొన్నారు.

## కోటిసంతకాల సేకరణ పేపర్లతో నిరసన



**పగిడ్యాల, జనవరి 18,ప్రభాతవార్త** కోటిసంతకాల సేకరణపేపర్లతో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు భాస్కరరెడ్డి అధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు సాజిదాబేగం అధ్యక్షతన జరిగిన నిరసన సమ్మెకార్యక్రమంలో కుర్షిద్‌బీ మాట్లాడుతూ 38రోజులుగా సమస్యలను పరిష్కరించాలనీ నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో కోటి సంతకాల సేకరణతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనాప్రభుత్వం స్పందించి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలనీ లేనిచో ఆమరణ దీక్షలు చేపట్టేందుకు వెనకాడేప్రశక్తిలేదన్నారు. రాములమ్మ, నాగమణి, పద్మావతమ్మ, వరలక్ష్మి, నారాయణమ్మ, భాస్కరామణి, సునీత, శ్రీలక్ష్మి కైరూన్‌బీ తదితరుల పాల్గొన్నారు.

## నాసిరకంగా పనులను ఆమోదించిన ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలి



**ఆదోని రూరల్,జనవరి 18,ప్రభాతవార్త :** సంతెకూడ్లూరు చెరువును నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు ఆపాలని,నాసిరకం పనులను గుడ్డిగా ఆమోదించిన ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ అన్నారు. గురువారం ఆదోని జిల్లా సమితి ఆద్వర్యంలో సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభించిన నెలకే కుంగిపోయిన సంతెకూడ్లూరు చెరువును సందర్శించాలన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మరో వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామన్నారు. స్పందించిన సబ్ కలెక్టర్ తానే చెరువును సందర్శించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్రయాదవ్,కుబేరస్వామి, మహమ్మద్ అస్లాం,బిఎస్‌పి నాయకులు శాంతకుమార్ తదితరులున్నారు.

## నూతన పింఛన్‌లను పంపిణీ చేసిన సర్పంచ్



**మాలవల్లి(మంత్రాలయం), జనవరి 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్‌లను గ్రామ సర్పంచ్ సీతారామిరెడ్డి గురువారం పంపిణీ చేశారు. మాలపల్లి గ్రామసచివాలయ పరిధిలో పదకొండు నూతన పింఛన్‌లు మంజూరుకాగా మాలపల్లికి ఐదు మంజూరయ్యాయి. ఈ పింఛన్ నగదును సర్పంచ్ లబ్దిదారులకు అందజేశారు.ఇంకా ఎవరైనా పింఛన్‌లకు అర్హులై ఉంటే సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

## ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి



**హొళగుంద,జనవరి 18,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెదేపా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్‌టి రామారావు అన్నారు. ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆద్వర్యంలో జరిగాయి. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగువారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలల చాటాడన్నారు. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు..అని భావించి తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఎస్‌టి,ఎస్‌టి,బిసి,మైనార్టీలు, బడుగు,బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన మహనుభావుడు ఎన్‌టిఆర్ అన్నారు. రూ.2లకే కిలో బియ్యం,పేదలకు ఇళ్ల నిర్మాణాలు, జనతా వస్త్రాలు,వృద్దాప్య పింఛన్,రూ.50లకే హార్స్‌పవర్ విద్యుత్ ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అటు సినీ రంగానికి,ఇటు రాజకీయ రంగానికి వన్నె తెచ్చిన నాయకుడు ఎన్‌టి రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు శేషగిరి,రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కె ఆదాం,గాదిలింగ,ఐటిడిపి హనుమంతు,మురళీ రైస్‌మిల్, పీరన్న, వెంకటేష్,సలీంభాషా,తెదేపా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్



**ఆస్పరి,జనవరి 18,ప్రభాతవార్త** నందమూరి తారక రామారావు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పేద, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణయాదవ్,టిడిపి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, తిమ్మన్న,రామలింగప్ప,సతీష్‌కుమార్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కు నందు తెదేపా జెండా కట్ట వద్ద ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్‌టిఆర్ తెలుగు జాతి ఆత్మ గౌరవం కాపాడారన్నారు. తెదేపా పార్టీ బడుగు,బలహీన వర్గాల కోసం స్థాపించి ఆనాడే రూ.2లకే కిలో బియ్యం,సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. పేదలకు గుర్తింపు వచ్చింది తెదేపాతోనే అన్నారు. ఇలాంటి నాయకుడు మన మధ్యలో లేకపోవడం చాలా భాదాకరమన్నారు. అలాగే తెదేపా నాయకులు సాలీసాహెబ్,శ్రీనివాసగౌడ్,ఎంపిటిసి నరసన్న,సర్పంచ్ అంజినేయలు ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్బంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అంజినయ్య,నారాయణ, శ్రీనివాసులు,చిదానంద,ఫోటో వీరేష్,ఓబులేషు,మారేష్,ఉదయ్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ వల్లే బడుగు,బలహీన వర్గాలకు గుర్తింపు



**దేవనకొండ,జనవరి 18,ప్రభాతవార్త :** స్వర్గీయ నందమూరి తారక రామారావు వలనే బడుగు,బలహీన వర్గాల వారికి గుర్తింపు వచ్చిందని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ అన్నారు. గురువారం విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా విజయభాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ 1982లో టిడిపి పార్టీని స్థాపించి 9నెలల వ్యవధిలోనే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టిడిపినేనని అన్నారు. సినీ,రాజకీయాల్లో సరికొత్త ఒరవడిని సృష్టించి తెలుగు నాట చైతన్యాన్ని నింపి రామరాజ్యం అంటే ఏమిటో తెలుగు ప్రజలకు పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్‌టి రామారావు అని గుర్తుచేశారు. బడుగు,బలహీన వర్గాల కోసం సబ్సీడీ కింద రూ.2లకు కిలోబియ్యం,కొత్త ఇళ్ల నిర్మాణం,పేదలకు ఇళ్లస్థలాలు,జనతావస్త్రాలు అందించిన గొప్పవ్యక్తి ఎన్‌టిఆర అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,ఉచ్చీరప్ప,రామారావు నాయుడు, వీరేష్, మలకన్న,మల్లయ్య,మాజీ ఎంపిటిసి వెంకటేష్,సర్పంచ్‌లు భాస్కర్,శేషిరెడ్డి,బండ్లయ్య,డీలర్ బండ్లయ్య,మల్లికార్జునగౌడ్, మస్తాన్,చాంద్‌భాషా,రాజశేఖర్‌గౌడ్,నాగేశ్వర రావు, రాజగోపాల్‌గౌడ్,సుభాన్,ఐటిడిపి నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**మాధవరం(మంత్రాలయం),జనవరి 18,ప్రభాతవార్త** :మండల పరిధిలోని మాధవరం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి టిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.మాజీ కెడిసిసి ఛైర్మెన్ రామిరెడ్డి తనయులు,టిడిపి నియోజకవర్గ నాయకులు రాఘవేంద్రరెడ్డి,రఘునాథ్‌రెడ్డి, యువనేత రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ముందుగా టిడిపి జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజకీయం అంటే సామాన్యులు సైతం ఉన్నత పదువులు అలంకరించి సేవచేసే భాగ్యం కేవలం ఎన్‌టిఆర్ మాత్రమే చేశాడన్నారు. ఎన్‌టిఆర్ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రి అయ్యాడన్నారు.కావున ఆయన ప్రజలకు చేసిన సేవలను ఎప్పటికి మరచిపోలేమన్నారు.ఈ కార్యక్రమంలో రాకేష్‌రెడ్డి,వీరేష్,చిన్న లక్ష్మణ్ణ,రామలింగప్ప,రంగడు,రామాంజి,వరదరాజులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో..ఆలూరు గడ్డపై.. వైకాపా జెండాను ఎగురవేస్తాం..!



**ఆలూరు/హొళగుంద,జనవరి 18,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో..ఆలూరు గడ్డపై..వైకాపా జెండాను ఎగురవేస్తామని ఆలూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త బి విరుపాక్షి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన షేక్షావలి,షాషావలి తాతల దర్గాలను ఆయన సందర్శించి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి,వైకాపా మండల కన్వీనర్ షఫీవుల్లా,యువ నాయకులు దర్గప్ప,ఎస్‌కె గిరిలు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. దర్గా నిర్వాహకులు మహబూబ్ భాషా,ఆలయ ఈఓ అబ్దుల్ రెహమాన్‌లు గౌరవప్రదంగా ఆయనకు స్వాగతం పలికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో విరుపాక్షి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం కోసం సిఎం జగన్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. నవరత్న పథకాల ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఇంటి గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శం సిఎం జగన్ అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో,నియోజకవర్గంలోని జడ్‌పిటిసిలు,ఎంపిపిలు,సర్పంచ్‌లు అందరి సమిష్టి సహకారంతో రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై వైకాపా జెండాను ఎగరేస్తామన్నారు. కార్యకర్తలు ఎవ్వరు కూడా అధైర్య పడొద్దన్నారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా వారికి వెన్నంటే ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బిగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎల్లార్తి గ్రామంలోని బిసి కాలనీ,ఎస్‌సి కాలనీల్లో వెలసిన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతి,వైకాపా సీనియర్ నాయకులు రామకృష్ణ,దొడ్డబసప్ప,ముద్దటమాగి వెంకటేష్,రాఘవేంద్ర,చిన్నహ్యాట మల్లికార్జున,హఫీజ్,ఇమానుల్లా పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు యాదవులను గుర్తించాలి



**పత్తికొండ,జనవరి18,ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలు యాదవులకు ఎంపి,ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించి వారిని గుర్తించాలని యాదవుల చైతన్య వేదిక నియోజకవర్గ కార్యదర్శి తిమ్మయ్య యాదవ్,మల్లికార్జున యాదవ్,గుడిసె నరసింహ యాదవ్,యాదవుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు.గురువారం పత్తికొండలో రమ్య రిసార్ట్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో యాదవులకు ఎంపి,ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించాలని,ఇన్నేళ్ల రాజకీయాల్లో యాదవులను రాజకీయ పార్టీలు గుర్తించి సముచిత స్థానం కల్పించడంలేదని వారన్నారు.కర్నూలు ఉమ్మడి జిల్లాలో రాజకీయాల్లో గత 30 సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్న ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న లక్కీబ్రదర్స్ రామపుల్లయ్యకు ఎంపి టిక్కెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.రాయలసీమ జిల్లాల్లో యాదవులకు ఒక సీటు కూడా కేటాయించలేదని,అధికార పార్టీ కులం,మతం చూడమని చెప్పే వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమలో ఒక్క యాదవ కులస్థుడికి కూడా టిక్కెట్ కేటాయించలేదని వారు ఆరోపించారు.ఇప్పటికైనా రాజకీయ పార్టీల నాయకులు యాదవులను గుర్తించి ఎంపి,ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించాలని వారు కోరారు.లకీ బ్రదర్స్ రామపుల్లయ్యకు రాజకీయ అనుభవం ఉన్నప్పటికి కూడా ఇలాంటి వ్యక్తులను గుర్తించలేకపోతున్నరన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు వెంకటస్వామి యాదవ్,చంద్రశేఖర్ యాదవ్,తెర్నేకల్ శ్రీనివాసుల యాదవ్,మల్లికార్జున యాదవ్,వెంకటరమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల కాంగ్రెస్ అభ్యర్ధి రాజేష్



**నంద్యాల,జనవరి 18,ప్రభాతవార్త ప్రతినిధి :** రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల కాంగ్రెస్ అభ్యర్థిగ అర్యవైశ్య యువనాయకుడు గోళ్ల రాజేష్ అ పార్టి ఎంపిక చేసినట్లు సమాచారము .ఇతనికికాంగ్రెష్ అదిష్టానము గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది.ఈ నెల 23న అదిష్టానము గోళ్ల రాజేష్‌ను అదికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారము ,,

## వైసీపీ శ్రేణులతో కలియుగ దేవుని దర్శించుకున్న ఆదిమూలపు సతీష్



**కోడుమూరు,జనవరి 18,ప్రభాతవార్త :** కోడుమూరు అసెంబ్లీ వైసీపీ ఇన్‌చార్జ్ ఆదిమూలపు సతీష్ గురువారం నియోజకవర్గంలోని కోడుమూరు మండల వైసీపీలోని ఒకే సామాజిక వర్గంతో కలియుగ దేవుడు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకొని ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ దర్శన భాగ్యం తమకు కలుగ లేదని ఈ పర్యటనకు నియోజవకవర్గంలోని కోడుమూరునే ఎంచుకోవడం ఏమిటని కూడా వైసీపీలో స్వరం లేచింది. నియోజకవర్గంలోని సి.బెళగల్,గూడూరు,కర్నూలు మండలంలోని వైసీపీ శ్రేణులకు దేవుని సన్నిధికి పిలుపు ఇవ్వక పోవడం గమనార్హం. ఈ దర్శనంకు వివిధ సామాజిక వర్గాలకు చెందిన సర్పంచులతో పాటు స్థానిక సంస్థల ప్రతినిధులను, వైసీపీ ఆవిర్భావం నుంచి ఉన్న నాయకులకు పిలుపు ఇచ్చి ఉంటే తాము కూడా దేవ దేవుని దర్శించుకునే వాళ్లమని అప్పుడే తమపై సీత కన్ను వేశారని వైసీపీలో ముసలం ఏర్పడడం శోచనీయం. ఆలి .. లేదు ... సోలీ లేదు .. కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా కోడుమూరు వైసీపీ ఇన్‌చార్జ్ ఆదిమూలపు సతీష్ అనుసరించిన వైఖరి నియోజకవర్గంలోని గూడూరు,సి.బెళగల్,కర్నూలు మండలంలోని వైసీపీ శ్రేణులను చిన్న చూపారని తెలుస్తోంది. ఇప్పటి నుంచే పార్టీలో తారతమ్య భేదాలు సృష్టిస్తే రాబోయే రోజుల్లో తమకు ఎలా అందుబాటులో ఉంటారని కూడా ఆయా గ్రామాల ప్రజలకు సందేహాలు లేవ నెత్తడం కొసమెరుపు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానేత ఎన్టీఆర్



**కొలిమిగుండ్ల,జనవరి18,ప్రభాతవార్త:** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మహానేత,మాజీ ముఖ్యమంత్రి,నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు అని టీడీపీ పార్టీ ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహానేత ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి రాజకీయ చైతన్యం కోసం ఎన్ఠీఆర్ ఎంతగానో కృషి చేశారని తేదేపా నాయకులు కొనియాడారు.తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత దక్కిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తోట శివారెడ్డి,రామచంద్రారెడ్డి ,శివరామిరెడ్డి,పి.సి.వెంకటేశ్వరరెడ్డి,బందార్లపల్లె కళ్యాణ్‌రెడ్డి,నారాయణరెడ్డి,రాజశేఖరరెడ్డి,కేశవరెడ్డి,టైలర్ రాముడు,మధు, భూపాల్,మద్దయ్య,మోహన్,హరి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఖ్యాతిని పెంచిన ఎన్‌టిఆర్



**పెద్దకడబూరు,జనవరి 18,ప్రభాతవార్త:** ఏపి మాజీముఖ్యమంత్రి నటసార్వభౌముడు.ఆంధ్రుల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వవర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన పెద్దకడబూరులో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి ఇంటివద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అక్కడినుండి ఎన్‌టిఆర్ చిత్రపటంతో ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా రమాకాంత్‌రెడ్డి,బసలదొడ్డి ఈరన్నలు మాట్లాడుతూ తెలుగు ప్రజలకోసం రాజకీయ పార్టీని స్థాపించి తొమ్మిది నెలలకే అధికారం చేపట్టిన ఘనత ఒక్క ఎన్‌టిఆర్‌కే దక్కిందన్నారు.ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు.ఆయన ఆశయ సాధనకోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహిళానేత నరవ శశిరేఖ,యేసేపు,ఆంజనేయులు,దశరథరాముడు,ఎంజి నరసన్న,వీరేష్‌గౌడ్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్

**- టీడీపీ జిల్లా యూత్ లీడర్ బొగ్గుల దస్తగిరి**



**సిబెళగల్,జనవరి18,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ఆద్యుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ జిల్లా యూత్ లీడర్ బొగ్గుల దస్తగిరి అన్నారు.గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన సిబెళగల్‌లో ఎన్టీఆర్ పార్క్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పేదలకు కూడు,గూడు,గుడ్డ అందించడంతోపాటు పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని నినదించారన్నారు.రెండు రూపాయాలకు కిలో బియ్యం,పేదలకు పక్కా గృహాలు,జనతా వస్త్రాల పథకం,ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించారన్నారు.స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో మహిళలకు 9శాతం,బీసీలకు 20శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు.వృద్ధాప్య పెన్షన్,తెలుగు గంగ వంటి పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు.అధికార వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువచేయడానికి మాండల వ్యవస్థను శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పోలకల్ తిమ్మప్ప,బాలాజీ వెంకటేష్,ధనుంజయ్,అమర్‌నాథ్,మాజీ జెడ్పీటీసీ చంద్రశేఖర్,బురాన్‌దొడ్డి సర్పంచ్ రామాంజనేయులు,గొల్లలదొడ్డి ఖాజావలి,వెంకటప్ప,కర్రె బజారి,గోవిందు,మండలంలోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**నందవరం, జనవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 28వ ఎన్టీఆర్ వర్ధంతిని తెలుగుదేశం నాయకులు నాగరాజు గౌడ్, మాదవరావు దేశాయ్‌లు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ అమర్ హై జోహార్ ఎన్టీఆర్ అని ఘన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు ప్రజల అభ్యున్నతి కొరకు కృషిచేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఈవర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ గ్రామాల్లో చేపట్టారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్టీఆర్ వీరాభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగమేశ్వరం ఆలయం వద్ద చలువ పందిళ్ళు ఏర్పాటు

**కొత్తపల్లి,జనవరి,18 ప్రభాతవార్త :** సప్తనదుల సంగమేశ్వరంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం భారీగా చలువ పందిళ్ళు ఏర్పాటు చేసిన ట్లుగా ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు.రానున్న వేసవి కాలం దృష్ట్యా నీటికి ఇబ్బందులు పడకుండ నీటి ట్యాంకులు,కొళాయిలు,మహిళలకు వసతులు ఏర్పాటు చేశామన్నారు.దాదాపు 20సంవత్సరాలుగా ఈ సౌకర్యం కల్పిస్తున్నామని,మృగశిర కార్తీవరకు ఉంటుందన్నారు.

**సంగమేశ్వరుడిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి కుటుంబ సభ్యులు;**సప్తనదుల సంగమేశ్వర క్షేత్రన్ని గురువారం తెలంగాణ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సతీమణి,ఆయన బంధువులు దర్శించుకున్నారు.వేపాదారు శివలింగానికి నదీజలాలతో జలాభిషేకము,కుంకుమార్చన,పుష్పార్చన,వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రైతుల పొలాల్లో స్మార్ట్ మీటర్లు అమర్చితే పగలగొట్టేది ఖాయం



**పెద్దకడుబూరు రూరల్,జనవరి 18,ప్రభాతవార్త :** రైతుల పొలాల్లో స్మార్ట్ మీటర్లు అమర్చితే పగలగొట్టేది ఖాయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్,సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. గురువారం ఏపి రైతుసంఘం ఏఐకెఎస్ ఆద్వర్యంలో పెద్దకడుబూరు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అంగీకారం తెలుపకుండ 2022లో విద్యుత్ సవరణ బిల్లు చట్టాన్ని కేంద్రప్రభుత్వం తెచ్చిందని కేంద్రప్రభుత్వం రైతులపై విద్యుత్ భారాన్ని మోపాలనే ఉద్దేశ్యంతో ఈ విద్యుత్ సవరణ బిల్లులు తెచ్చిందన్నారు. ఈ చట్టాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే ప్రభుత్వాలు కూడా వ్యతిరేకించాయన్నారు. పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు అమర్చితే రైతులు పూర్తిగా నష్టపోతారన్నారు. ఈ విద్యుత్ మీటర్లు మానుకోకపోతే కచ్చితంగా సిపిఐ,రైతుసంఘం ఆద్వర్యంలో రైతులను పోగు చేసి మీటర్లు పగలగొడతామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం విద్యుత్ ఏఈ సుబ్బయ్యకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షులు జాఫర్ పటేల్,సిపిఐ కుమ్మరి చంద్ర,రహిమాన్,మహమ్మద్ హుస్సేన్,రంగస్వామి,వెంకటరాముడు,వీరేష్,రామాంజి,తలారి బాబు,ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి



**కర్నూలు విద్య, జనవరి 18, ప్రభాతవార్త:** కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష అభియాన్ కర్నూలు అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సిహెచ్ విజయజ్యోతి కుమారిని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోరారు. సమగ్ర శిక్ష కర్నూలు అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్‌గా నూతనంగా నియమింపబడిన సిహెచ్ విజయజ్యోతి కుమారిని వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదిన జీతాలు చెల్లించాలని, కేజీబీవీ పాఠశాలల సమయ వేళలను మిగిలిన మేనేజ్‌మెంట్ పాఠశాలల మాదిరిగానే ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉండాలని, డిసెంబరులో సమ్మెకాలానికి సంబంధించిన జీతాన్ని డిసెంబరు నెలజీతంలోనే కలిపి మంజూరు చేయాలని, పాఠశాలల గ్రాంట్లను పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని, 2017లో ఎస్‌ఎస్‌ఏ కింద మంజూరై అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను పూర్తిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీదర్, దేవదాసు, గోవింద్ నాయక్, వెంకటరాముడు, సునీల్‌కుమార్, గోవిందు, శివ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు స్ఫూర్తి ప్రధాత నందమూరి తారక రామారావు



**తుగ్గలి,జనవరి 18,ప్రభాతవార్త :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్వచ్చమైన రాజకీయాలకు స్ఫూర్తి ప్రధాత అని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్‌రాముడులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ విశ్వాసానికి ఆత్మగౌరవానికి ఎన్‌టిఆర్ మారుపేరు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్,కొత్తూరు శివరాముడు,ఎస్‌టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటపతి, ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్,నరసింహ చౌదరి,బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్‌యాదవ్,గిరిగెట్ల మధు,తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మ,పగిడిరాయి డీలర్ సుంకన్నతో పాటు మరింతమంది నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా



**ఆత్మకూరు జనవరి18,ప్రభాతవార్త:** పట్టణంను అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 24వ వార్డులో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ముందుగా 24వ వార్డు కౌన్సిలర్ పార్వతి ఛైర్మన్‌కు మర్యాద పూర్వ కంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ఆంధ్రప్రదే శ్ ఎథిక్స్ కమిటి ఛైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం ఎం ఎల్ఏ శిల్పా చక్ర పాణిరెడ్డి సహకా రంతో గడపగడప వైసిపి ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన నిధుల చేత వార్డులో అభివృద్ది పనులు కొనసాగిస్తు న్నామని తెలిపారు. వార్డు ప్రజలకు డ్రైనేజి కాలువలు, విద్యుత్ దీపాలు, మంచినీటి సమస్య, ఇతర సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ బృందం ప్రజా సమ స్యలపై ముందుం టుందని తెలియజేశా రు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, కాంట్రా క్టర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.


**శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం**

**శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా-ఆంధ్రప్రదేశ్**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

ఆర్.సి.నెం.యఫ్3/184/2024 తేది : 15.01.2024

మహాశివరాత్రి - 2024 బ్రహ్మోత్సవాల సందర్భముగా దేవస్థానము గ్యాస్ గోడౌనునకు అవసరమైన గ్యాస్ బర్నర్లు,పైపులు మరియు అడాప్టర్స్ మొదలగు విడి పరికరములు సరఫరా చేయుటలో అనుభవము కలిగిన రిజిష్టర్డ్ సంస్థల నుండి టెండర్లు కోరడమైనది.

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్ సైట్ www.apeprocurement.gov.in నందు మరియు వసతివిభాగము సహాయ కార్యనిర్వహణాధికారి ఫొన్ నెం.9491848199 ద్వారా తెలుసుకోనవచ్చును.

**డి.పెద్దిరాజు, డిప్యూటీ కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి**

# రాయలసీమ నుండే ముఖ్యమంత్రులు.. రాళ్ల సీమ చేశారు

**- 17మండలాల్లో కరువు ఉంటే 6మండలాలకే పరిమితమా?**
**- కడప జిల్లాలో కూడా కరువు విలయతాండవము అడుతుంది**
**- కుమారస్వామి**



**నంద్యాల, జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి :** నాటి ఉమ్మడి అంధ్రప్రదేశ్‌కు నేటి ప్రత్యేక ఎపికి కూడా అ ందరు రాయలసీమ నుండి వచ్చిన ముఖ్యమంత్రులే కాని దానికి రాళ్ల సీమగా మార్చారని ఎపి కిసాన్ మోర్చ అద్యక్షులు కుమార స్వామి అన్నారు. గురువారము నంద్యాల పట్టణంలోని డాక్టరు అబిరుచి మదు నేతృత్వంలో బిజేపి కిసాన్ మోర్చ కార్యవర్గ సమావేషము నిర్వహించారు. ఈసందర్భముగా అక్కడకు వచ్చిన వ్యక్తలు రైతుల సమస్యలపై పదునైన పరుశపదజాలాలు వాడి ప్రసంగించారు. అనంతరము రాష్ట్ర కిసాన్ మోర్చ అద్యక్షులు చిగురుపాటి కుమార స్కామి మాట్లాడుతూ నాటి ఉమ్మడి ఎపి నేటి ప్రత్యేక ఎపికి కూడా రాయలసీమ నుండే ముఖ్యమంత్రులు సారథ్యము వహిస్తున్నారు. కాని ఎ ఒక్కరు సీమ అబివృద్ధి గురి ంచి అలోచించిన నాయకుడు లేడని చెప్పారు. ఎంత సే ఓటర్ల రాజకీయాలు చేయడము తప్పన అబివృద్ధి గురించి ఏనాడు పట్టించుకోలేదన్నారు.ముఖ్యంగా నంద్యాల జిల్లా వ్వవసాయ రంగములో దేశములోనే మొదటి స్థానము సంపాదించిందన్నారు. నంద్యాల, కర్నూలు జిల్లాలో సోనామసూరు,వడ్లకు పెట్టింది పేరన్నారు.ఇక్కడి నుండి రాష్ట్రం నలుమూలలకు కాకుండా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తునా ్నరని చెప్పారు. అలాగే నంద్యాల ప్రాంతము సీడు హబ్‌గా రాష్ట్రానికే తలమానిక మన్నారు. అయితే ఇక్కడ సీడు హబ్ పేరుతో అన్ని నకీలీ విత్తనాలు తయారు చేసి దేశం మొత ్తం విక్రయిస్తున్నారని చెప్పారు. ఈ నకీలీ హబ్‌లు స్థానిక వైసిపి నాయకుల కనుసైగల్లోనే నడుస్తున్నాయని అరోపించారు. ఈప్రభుత్వం ఒక్కరికికూడా అనుకూలంగా లేదన్నారు. అందరికి శత్రువులుఉన్నారని చెప్పారు. గర్భములో ఉన్న శిశువు కూడా నాల్గు నెలల తర్వాత ఈ భూమి మీదకు వస్తే బాగుంటుందని అనుకుంటుందని చెప్పారు. మనిషికి జబ్బువస్తే మీరు ఇచ్చే కల్తీ మందు తాగితే చావడానికి చాలా రోజులు పడుతుంది. కాని మీరు ఇచ్చేనకిలీ విత్తనాల వల్ల రైతులు అత మ్మహత్య చేసుకుంటున్నారని చెప్పారు. ఇక్కడ కేవలము ప్రాసింగ్ కాదు చేస్తున్నది కవరు మార్చి ఎగుమతి చేస్తున్నారని అరోపించారు.రాయలసీమను రాయలసీమగా మార్చారని చెప్పారు. బిజేపి దీనినిని రతనాల సీమగా చూస్తున్నామని చెప్పారు. ఇక్కడ రైతులు కరువులో అల్లాడుతుంటే ముఖ్యమంత్రికాని వ్యవసాయ మంత్రి కాని రైతులను పలుకరించిన డాఖనాలు లేవన్నారు. ఇక్కడ ఉన్న అలగనూరు రిజిర్వాయరు 5సంవత్సరాల క్రితము కూలి పోయే స్థితికి వచ్చింది. దీనిని నాటి నందమూరి తారకరామారావు ప్రారంబించారు. దీనికి కేవలము 25,30 కోట్లు మాత్రమే ఖర్చు అవుతున్న కూడా దానికి నిదులు విడుదల చేయలేదని అరోపించారు. చివరకు దానికి నీటిని బంద్ చేశారని చెప్పారు. .కాని దానికి బాగు చేయడము మాని వేశారని చెప్పారు. ఇలాగే కొనసాగితే త్వరలో విజయవాడలో మహాదర్నా చేసి ఈప్రభుత్వాని దించే వరకు పోరాటము చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో డాక్టరు మదు ,జిల్లా కిసాన్ మోర్చ అద్యక్షులు రామకీస్టారెడ్డి కిసాన్ జోనల్ ఇంచార్జి చంద్రశేఖరు, స్టేట్‌జనరల్ సెక్రటరీ సరేంద్రరెడ్డి, భూమారాజశేఖరరెడ్డి సీనిˆయర్ నాయకులు తూము శివారెడ్డి, ధనుంజయరెడ్డి రామకృష్ణనాగమద్దిలేటి,రామచంద్రారెడ్డి గోపాలరెడ్డి మోహన్‌రెడ్డి, మహిళా మోర్చ నాయకురాలు బత్తినస్వాతి, మదుర, మండల్ల గంగాదర్ గురుబ్రహ్మ మదు గోపాల్, రామమనోహర్‌నా యుడు,పట్టణ అద్యక్షులుకాశెట్టిచంద్రశేఖరుమద్దిలేటి స్వామిఅంజనే యులు శ్రీలక్ష్మి,వేంకటేశ్వర్లుస్వామిగుప్తా, నరసప్ప, గుర్రప్ప ఉపేంద్రనాదరెడ్డి బాలమునితిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాత, పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించండి - జిల్లా కలెక్టర్



**నంద్యాల, జనవరి 18, ప్రభాతవార్త:** నిష్పక్షపాత, పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ ఈఆర్‌ఓలను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎలక్ట్రోరల్ రోల్, పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు, జాతీయ ఓటర్ల దినోత్సవ ఏర్పాట్లు, ఎన్నికల సన్నద్ధత, పోలింగ్ అధికారులకు శిక్షణ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల 22వ తేదిన విడుదల చేసే ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా రూపకల్పన చేయాలన్నారు. ఓటరు జాబితా సవరణలో అభ్యంతరాలుంటే క్షుణ్ణంగా పరిశీలించి రూపొందించాలని తుది జాబితా తర్వాత తప్పులు దొర్లితే సంబంధిత ఈఆర్‌ఓలపై చర్యలు తప్పవన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై స్పెషల్ అధికారులు పర్యవేక్షించి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంల వినియోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ప్రాధాన్యతపై స్వీప్ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకుని పనులు చేపట్టాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈనెల 25వ తేది జాతీయ ఓటర్ల దినోత ్సవాన్ని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పెద్దఎత్తున నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ పుల్లయ్య, ఈఆర్‌ఓలు, స్పెషల్ అధికారులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం .. ప్రాణదానం : మాండ్ర



**నందికొట్కూరుటౌన్, జనవరి 18, ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యం .. కానీ ఆరోగ్యానికి ప్రాణం పోసేది రక్తదానమే, అవసరం అయితే ఒక చుక్క రక్తం కూడా దొరకని పరిస్థితుల నేపథ్యంలో కారణజన్ముడిగా భావిస్తూ వివిధ రూపాల్లో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం నందికొట్కూరులోని అల్వాలసత్రంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి స్వచ్ఛందంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు ముందుకు వచ్చి రక్తదానం చేసి చావుబతుకుల్లో ఉన్న వారి ప్రాణ రక్షణకు కారకులయ్యారని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. గురువారం నందికొట్కూరు అల్వాల సత్రంలో ఎన్టీర్ వర్ధంతి సందర్భంగా మాండ్ర ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధితో పాటు వారి బాగోగులపై కూడా దృష్టి పెడుతుందన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సమాజసేవలో ముందుందన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా తెలుగుదేశం పార్టీ పరంగా కూడా అనేక సేవా కార్యక్రమలు చేపడుతూ ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు కూడా తమవంతు సహాయం చేస్తుందన్నారు. ముఖ్యంగా ఇలాంటి సందర్భాల్లో కూడా ప్రత్యేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు అవసరమైన రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, అందుకు నాయకులు, కార్యకర్తలు సహకరిస్తున్నారన్నారు. భవిష్యత్‌లో తెలుగుదేశం పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని, బిసిలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు రక్తదానం చేసేందుకు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గిత్తా జయసూర్య, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మిడుతూరు టిడిపి కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, నాయకులు గిరీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, ముర్తుజావలి, జమీల్, మద్దిలేటి, వంగాల శివరామిరెడ్డి, కాపు సంఘం నాయకుడు రాము, జనసేన నాయకులు రవికుమార్, పాల్గొన్నారు.

## కారణజన్ముడు ఎన్‌టిఆర్ :-టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి

**:-మంత్రాలయంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు**



**మంత్రాలయం,జనవరి 18,ప్రభాతవార్త:** టిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ కారణజన్ముడని నిరుపేదల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని టిడిపిఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.గురువారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఎన్‌టిఆర్ 28వ వర ్ధంతి వేడుకలు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ముందుగా పన్నగ హోటల్ నుండి శ్రీ రాఘవేంద్రస్వామి సర్కిల్ వరకు టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్ళు అనే నినాదంలో టిడిపి పార్టీని స్థాపించినట్లు తెలిపారు.ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు.ఎన్‌టిఆర్ హయాంలో రూ.రెండు కిలోబియ్యం,వృద్దాప్య పింఛన్లు,గృహ నిర్మాణాలు,జనతా వస్త్రాలు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాడన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,మల్లికార్జునరెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,చావడి వెంకటేష్,అబ్దుల్,హనుమంతు,తిక్కస్వామిగౌడ్,జెట్టి వీరేష్,విజయరా మిరెడ్డి,మాలపల్లి చంద్ర,భాస్కర్‌రెడ్డి,సల్మాన్‌రాజు,వట్టెప్ప నరసింహులు,యోబు పాల్గొన్నారు.

## రాయలసీమకు నీరు అందించిన మహోన్నత వ్యక్తి రామారావు



**ఆత్మకూరు జనవరి18,ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంత ప్రజలకు తెలుగు గంగా ద్వారా నీరు అందించిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డిలు అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘన నివాళ్లులు అర్పించారు. అనంతరం టిడిపి పార్టీ కార్యాలయ ఆవరణంలో మెగా రక్తదాన శిభిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని నిర్వహించడం జరిగిందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎలుగెత్తి చాటిన మహనీయుడు రామారావు అని తెలిపారు. నేడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కనీసం రాజదాని కూడా లేకుండా అందరికి చులకనగా అయ్యామని తెలిపారు. టిడిపి పార్టీని స్థాపించిన 9నెలలోనే అదికారంలోకి వచ్చిన ఘనత తేదేపాదేనన్నారు. రాబోయో ఎన్నికల్లో తెలుగుదేశం పార్ట అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు కిష్టయ్య, కలిముల్లా, వెంకటేశ్వర్లు, అబ్దులాపురం బాష, కొప్పరపు రవిప్రసాద్, రాజారెడ్డి, దినకర్, సుదర్శన్, మురళి, తదితరులు పాల్గోన్నారు.

## అక్రమ కర్ణాటక మద్యంపై దాడులు



**ఆదోనిటౌన్, జనవరి18, ప్రభాతవార్త;** ఆదోని సెబ్‌స్టేషన్, కర్నూలు డీటీఎఫ్‌కి చెందిన సెబ్ అధికారులు గురువారం ఉదయం కౌతాళం మండలంలోని తోవి క్రాస్ వద్ద చేసిన దాడుల్లో ఎరిగేరి గ్రామానికి చెందిన కేశవ, భీమేష్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ విలేకరులకు తెలిపారు. వారి వద్ద నుంచి రెండు మోటార్ సైకిళ్లు, 22 కర్ణాటక మద్యం బాక్సులు రవాణా చేస్తుండగా సీజ్ చేసినట్లు చెప్పారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అలాగే బాపురం చెక్‌పోస్టు వారితో కలిసి చేసిన తనిఖీల్లో ఆదోని పట్టణానికి చెందిన హనుమంతమ్మ అనే మహిళ వద్ద 96 కర్ణాటక మద్యం ప్యాకెట్లను గుర్తించి అరెస్టు చేసినట్లు చెప్పారు. సదరు మహిళపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు అక్రమ కర్ణాటక మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. కర్ణాటక మద్యం తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ పోలీసులు పాల్గొన్నారు.

## బదిలీలపై ఆరోపణలు అవాస్తవం

**నిబంధనల మేరకే జాబితా రూపొందించాం - శామ్యూల్ పాల్**

**కర్నూలు, జనవరి 18, ప్రభాతవార్త :** విద్యాశాఖలో జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలలో ఎలాంటి అక్రమాలు జరగలేదని.... అందుకు సంబంధించి వచ్చిన ఆరోపణలు నిరాధారమని గురువారం కర్నూలు విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శామ్యూల్ పాల్ తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ 30వ తేదీన "వార్త" దినపత్రికలో ఉపాధ్యాయుల బదిలీలలో పైరవీలు అనే శీర్షికన వచ్చిన కథనాన్ని ఆయన ఖండించారు. అందులోని ఆరోపణలలో వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం నుంచి వచ్చిన సూచనల మేరకే పని చేశామన్నారు. బదిలీలు కోరే ఉపాధ్యాయులు కార్యాలయానికి వచ్చి ఇతర విధులకు ఇబ్బంది కలిగించడాన్ని తట్టుకోలేక బదిలీల ప్రక్రియను కార్యాలయంలో కాక మరోచోట నిర్వహించామన్నారు. అక్కడ కార్యాలయ సిబ్బంది కలిసికట్టుగా జాబితా రూపొందించారన్నారు. సదరు రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్‌లలో ఉపాధ్యాయులు అడిగిన ప్రాంతాలలో ఖాళీలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని స్పష్టం చేస్తూ... బదిలీల జాబితాను రాష్ట్ర కార్యాలయానికి పంపామని ఆయన వివరించారు. ఆ వ్యవహారంలో ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు. ముఖ్యంగా రూ.లక్షలు చేతులు మారాయని చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఆయన తీవ్రంగా ఖండించారు. సదరు బదిలీల ప్రక్రియను పూర్తిగా నిబంధనల మేరకే చేశామని తమ కార్యాలయ పరిధిలో ఎలాంటి అక్రమాలకు స్థానం ఇవ్వలేదని స్పష్టం చేశారు.

## యాంటి ఎక్స్‌మిస్ట్ ట్రైనింగ్‌లో ప్రతిభ కనబరిచిన నంద్యాల జిల్లా



**నంద్యాల క్రైం, జనవరి 18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప ్తంగా విశాఖపట్నం నందు గ్రేహాండ్స్ క్యాంపు నందు 2023 సంవత ్సరంలో నిర ్వహించిన యాంటి ఎక్స్‌మిస్ట్ ప్రోగ్రామ్‌కు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు నంద్యాల జిల్లా నుండి ఐదు మంది స్పెషల్ పార్టీ పోలీసులను పంపారు. ట్రైనింగ్ క్యాంపు నందు మావోయిస్టుల కదలికలు, కూంబింగ్ ఎదురుపడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎప్పుడు ఎలా జరపాలని అనే దానిపై ఫైరింగ్ శిక్షణ ఇండోర్ విభాగంలో మ్యాప్ రీడింగ్ విల్డ్ క్రోఫ్ట్ అంబుస్ కార్డన్‌సర్చ్ ఆయుధాలతో అనుసరించే వ్యూహం మొదలగు విభాగాల నందు దాదాపు 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందుఓ ఒకరు ఆర్మీ రిజర్వుపోలీస్ కాగ, నలుగురు సివిల్ పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచి బెస్ట్ ఇండోర్ విభాగం నందు ఓవరాల్ చాంఫియన్‌షిప్‌లో రెండవస్థానం ఎం యువరాజు సాధించారు. ఇండోర్ విభాగం నందు అత్యంత ప్రతిభ కనబరిచిన ప్రదీప్ నాయక్‌ను గురువారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రశంస పత్రాలతో వారిని అభినందించారు. జిల్లా ఎస్పీ వీరు నేర్చుకున్న మేలుకువలను జిల్లాలో జరగనున్న మొబులైజేషన్ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసులకు నేర్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఎస్బీ డిఎస్పీ సంతోష్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ మంజునాథ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదములో వ్యక్తి మృతి



**కోవెలకుంట్ల,జనవరి 18,ప్రభాత వార్త :** కోవెలకుంట్ల బనగానపల్లె అర్‌అండ్‌బి ప్రదాన రహదారిలో గురువారము జరిగిన రోడ్డు ప్రమాదములో వ్యక్తి మృతి చెందాడు. వివరాలలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని అమడాల గ్రామానికి చెందిన నిచ్చెనమెట్ల మద్దిలేటి (60) తన సొంత పని నిమిత్తము కోవెల కుంట్ల పట్టణానికి వచ్చి తన స్వగ్రామమైన అమడాలకు వెళ్లుతుండగా అతివేగముతో వెనుక వైపు నుండి వస్తున ్న ఎపి 39టిఈ 6146నెంబరు గల పల్యాగస సిమెంటు లారీ అతని స్కూటీని డీ కొట్టడముతోలారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే దుర్మణము చెందాడు. ఇతనికి బార్య పుల్లమ్మ, ముగ్గురు కుమారులుఒక కుమార్తె ఉన్నారు. కాగా వీరందరికి వివాహాలు కాలేదు. ఇటీవల నెల క్రితమువీరి కుటుంబానికి చెందిన పెద్దకుమారుడు బాలమద్దయ్య స్థానిక పాండురంగ స్వామి దేవాలయం గుడి సమీపములో జరిగిన రోడ్డు ప్రమాదములో మృతి చెందాడు.నెలవరుస వ్యవదిలోనే ఒకే కుటుంబములో కుమారుడు తండ్రి మృతి చెందడముతో అమడాలలో విషాదము అలుముకుంది.

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి - చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి



**అవుకు, జనవరి 18, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని జడ్పీహెచ్‌స్కూల్‌లో నిర్వహించిన ఆడుదాం అంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈమ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి విచ్చేశారు. ఈపోటీల్లో అవుకు మండలానికి చెందిన సింగనపల్లి, ఉప్పలపాడు జట్లు ఫైనల్‌కు రాగ ఫైనల్ మ్యాచ్‌లో ఉప్పలపాడు జట్టు విజేతగా నిలిచింది.ఈసందర్భంగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి దోహదపడతాయని క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఆయన తెలియజేశారు.

## బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**పత్తికొండ, జనవరి18, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో బాలకృష్ణ,ఎన్టీఆర్ ఫ్యాన్స్,లా యర్ సురేష్,సింగం శ్రీనివాసుల ఆధ్వ ర్యంలో గురు వారం దివంగ త మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పి ంచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కె.ఇ. శ్యాంబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు ఎంతో కృషి చేశారన్నారు.పేదలకు కూడు,గూడు,గుడ్డ ఉండాలని,కిలో రెండు రూపాయలకు బియ్యం,పేదలకు పక్కా గృహాలు,రెండు జతల జనతా వస్త్రాలు కల్పించారన్నారు.రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.యువతకు,తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ జెండాను ఎగురవస్తే ఎన్ ్టిఆర్ ఆశయ మేరకు ప్రతి పేదవారికి సంక్షేమం అందించవచ్చున్నారు. మాజీ సర్పంచ్ బత్తిని లోకనాథ్,తిప్పన్న, విజయోహన్‌రెడ్డి,తిమ్మయ్య చౌదరి,మీరా ఉసేన్,ఉచ్చురప్ప,కనకదిన్నె శ్రీనివాసులు,పర్లా ప్రకాష్,సుధాకర్,తిక్క రమేష్ పాల్గొన్నారు.

## విజయవంతమైన కిసాన్‌మోర్చా కార్యవర్గ సమావేషము



**నంద్యాల, జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి :**నంద్యాల పట్టణంలో బారీతీయ కిసాన్‌మోర్చ కార్యవర్గ సమావేషమబు విజయవంతము అయిందని నంద్యాల అసెంబ్లీ కన్వీనరు డాక్టరు మదు చెప్పారు. గురువారము నంద్యాల పట్టణంలో బారతీయ కిసాన్‌మోర్చ అద్యర్యంలో కార్యవర్గ సమావేషము డాక్టరు మదు నేతృత ్వంలో నిర్వహించారు ఈసమావేషమును ఎపి కాసాన్ మోర్చ అద్యక్షులు కుమారస్వామి హాజరు కావడము జరిగింది. అనంతరము అక్కడమహాదర్నా చేపట్టారు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన వికసిత్ బారత్ సంకల్పయాత్ర ద్వారా పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలక ఉ వివరించాలని కోరారు రాష్ట్ర ంలో ఉన్న రైతులను కరువు నుండి తక్షణమే అదుకోవాలని కోరారు.

## తుంగభద్ర వంతెన దగ్గర వాహనాలు తనిఖీ



**నందవరం, జనవరి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగలదిన్నె తుంగభద్ర వంతెన దగ్గర ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, నందవరం ఎస్ఐ తిమ్మయ్యలు వాహనాలను గురువారం తనిఖీచేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసు ్తన్న చెక్‌పోస్టును పరిశీలించారు. మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న వివిధ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర ్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట, అ క్రమ మద్యం వంటి సమస్యలపై ఉపేక్షించేది లేదన్నారు. అక్రమ మద్యం సరఫరా చేసిన వారిపై కేసులు నమోదుచేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరేష్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.